జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 305 | హైదరాబాద్ | 30 జూన్ 2025 | సోమవారం | 4 పేజీలు



## 'పోలీసు ప్రజావాణి'కి

# శ్రీకారం చుట్టిన సీపీ

### - ప్రజావాణిలో 28 ఫిర్యాదులు



(నిజామాబాద్ క్రైం బ్యూరో, ఇదీ సంగతి)

నిజామాబాద్ సీపీ సాయి చైతన్య పోలీసు ప్రజావాణికి శ్రీకారం చుట్టారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్లకు ఎవరైనా తమ సమస్యలను నేరుగా వచ్చి ఫిర్యాదు చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి 28 అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. అలాగే ప్రజాసమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని సూచించారు.

# డీఎస్ ఆత్మ క్షోభించింది

### - విగ్రహ ఆవిష్కరణ అమిత్ షా ఎలా చేస్తారు..
### - షబ్బీర్ అలీ ఆగ్రహం



(నిజామాబాద్, ఇదీ సంగతి)

డీఎస్ కాంగ్రెస్ వాది కాంగ్రెస్ పార్టీలో పుట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీలో చనిపోయారు అలంటిది అమిత్ షా తో విగ్రహవిష్కరణ చేసి ఆయన ఆత్మకు క్షోభ పెట్టారని మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ధ్వజమెత్తారు. డీఎస్ బీజేపీలోకి వెళ్ళలేదు, కానీ డిఎస్‌కు బీజేపీ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. సోమవారం కంఠేశ్వర్ బైపాస్ వద్ద దివంగత మాజీ మంత్రి డి.శ్రీనివాస్ గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అమిత్ షా నిజామాబాద్ వచ్చి అబద్దాలు చెప్పారు. బీజేపీయేతర రాష్ట్రాల పై అవినీతి ఆరోపణలు చేయడం అమిత్ షా కు అలవాటు అయిందన్నారు. అధికారం చేతిలో ఉన్నా బీఆర్ఎస్ అవినీతి పై 10 ఏళు ్లగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రాజకీయ ఆరోపణలు తప్ప తెలంగాణ కు బీజేపీ చేసిందేమీ లేదు పసుపు బోర్డు కార్యాలయం ఎన్ని సార్లు ప్రారంభిస్తారు. కార్యాలయాలు ప్రారంభిస్తే రైతులకు ఏం వస్తుంది. దమ్ముంటే పసుపు కు 15 వేలు మద్దతు ధర ప్రకటించాలి. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సాంకేతిక సమస్యలు ఉన్నాయి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చికే ఎన్నికలు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# బీజేపీకి రాజసింగ్ రాజీనామా

### - అధ్యక్ష పదవికి నామినేషన్ వేయనియ్యలేదని



(హైదరాబాద్, ఇదీ సంగతి)

తెలంగాణ బీజేపీ లో కొత్త అధ్యక్షుడి నియామకంతో అగ్ర నేతలమధ్య విబేధాలు తీవ్రం అయ్యాయి. గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు రాజాసింగ్. కాగా నేడు జరిగిన బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేయడానికి నాంపల్లి బీజేపీ కార్యాలయానికి రాజాసింగ్ భారీ అనూచార గణంతో చేరుకున్నారు. అయితే తన అనుచరులను బెదిరించారని, తాను ఇక పార్టీలో ఉండలేనని రాజీనామా చేస్తూ.. పార్టీకోసం తాను ఉగ్రవాదులకు శత్రువుగా మారానని, మీకో దండం, మీ పార్టీకి ఓ దండం అని రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి పంపించారు.

## డీఎస్ విగ్రహావిష్కరణలో..

# చెలరేగిన చైన్ స్నాచర్‌లు

### - హోం మంత్రి మీటింగ్‌ల్లో ముగ్గురి గొలుసులు మాయం
### - కేసులు నమోదు చేసిన పోలీసులు



(నిజామాబాద్ క్రైం బ్యూరో, ఇదీ సంగతి)

దేశ హెూం మంత్రి పాల్గొన్న డీఎస్ విగ్రహావిష్కరణలో లో గొలుసు దొంగలు చెలరేగి పోయారు. ఏకంగా ముగ్గరి గొలుసులు మాయం చేసారు.పోలీసులు కేసులు నమోదు చేసుకొని సీరియస్ గా దర్యాప్తు చేస్తున్నారు రూరల్ ఎస్ఐ ఆరీఫ్ తెలిపిన వివరాలు.. ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిన కాసుల రఘు,బాశెట్టి గంగాధర్ లు విగ్రహావిష్కరణ చూసేందుకు కంఠేశ్వర్ బైపాస్ ప్రాంతానికి వచ్చారు. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విగ్రహా విష్కరణ సమయంలో ఒక్కసారిగా ప్రజలు తరలిరావడంతో గుర్తు తెలియని దుండగులు కాసుల రఘు కు చెందిన 1.5 గ్రాముల బంగారం చైన్,అలాగే బాశెట్టి గంగాధర్ కు చెందిన 12 గ్రాముల బంగారం చైన్ ను మెడల్లో నుంచి అపహరించినట్లు తెలిపారు. ఈ మేరకు బాధితులు స్థానిక రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అలాగే పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన కిషన్ సమేళన్ లో మరో వ్యక్తికి చెందిన 1.5 గ్రాముల బంగారం గొలుసు అపహరించినట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.